https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

పేజీలు : 6

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

శనివారం/డిసెంబర్/31/2022

https://vijayamdaily.com



# విపక్ష విముక్తికి బీజేపీ యత్నం

- ఏకఛత్రాధిపత్యం కోసం కుటిల యత్నాలు
- మోడీ, షా మాత్రమే శాశ్వతం కాదు
- వామపక్ష పాలన ఉంది కాబట్టే కేరళ అభివృద్ధి
- మోడీ పాలనలో ఆకలిదేశంగా భారత్
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల్లో సంఘం జాతీయ అధ్యక్షులు విజయరాఘవన్



(ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్)

ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేస్తున్న బీజేపీ చివరకు విపక్షాలు కూడా లేకుండా చేయాలని చూస్తున్నదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు విజయరాఘవన్ అన్నారు. మోడీ, అమిల్షా మాత్రమే శాశ్వతం కాదన్నారు. క్షేత్రస్థాయిలో మన ప్రజాస్వామ్య పురోగామి శక్తులను మనవైపు తిప్పుకోవాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలోని వేదగిరి శ్రీనివాసరావునగర్ (భక్తరామదాసు కళాక్షేత్రం)లోని అమరవీరుల ప్రాంగణంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడో మహాసభలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు పి.సోమయ్య అరుణపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాయకులు అమవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. సంతాప తీర్మానాన్ని వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ ప్రవేశపెట్టారు. మహాసభ రెండు నిమిషాల మౌనం పాటించి అమరవీరును స్మరించుకున్నది. అనంతరం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య అధ్యక్షత వహించిన

మిగతా 2లో..

## పరోపకారి, పేదల పక్ష పాతి ఎంపీ నామ

-ఆపదలో పేదలకు నామ భరోసా

నిత్యం పేదల గురించే నామ ఆలోచన

-ప్రతి పేద వానికి సాయమే నామ లక్ష్యం


-సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాయల, నల్లమల, కూరాకుల



(ఖమ్మం, డిసెంబర్ 30(విజయంన్యూస్):

పరోపకారి, పేదల పక్షపాతి ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకుని పేదలకు పెద్ద ఎత్తున ఆర్థిక భరోసా, తోడ్పాటునందిస్తున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎంపీ నామ చొరవతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, అశ్వారావుపేట,మధిర, పాలేరు, సత్తుపల్లి, వైరా, కొత్తగూడెం తదితర నియోజకవర్గాలకు చెందిన 104 మంది లబ్దిదారులకు రూ. 45,74,500 మేర మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ రాయల శేషగిరిరావు, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం , రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల వారికి ఆపదలో ఆపన్నహస్తం అందిస్తూ చేయూతనందిస్తున్న ఎంపీ నామను రాబోయే కాలంలో మరింత ఉన్నత స్థానంలో ఉండేలా చూడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేద కుటుంబాలకు

మిగతా 2లో..





# నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలి

-ఎలాంటి పోలీస్ రహత కార్యక్రమాలు చేస్తే ఊరుకునేది లేదు

- బైక్ రేసులు, మద్యం తాగి వాహనాలు నడపరాదు

-ప్రజలకు సూచనలు చేసిన సీపీ విష్ణు ఎస్.వారియర్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ నిర్వహించుకునే సంబరాలు ఇతరుల్ని ఇబ్బందిపెట్టే విధంగా ఉండకూడదని పోలీసు కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు.ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు సజావుగా జరుపుకునే విధంగా పోలీసులకు సహకారించాలి సూచించారు. (మిగతా2లో)

## హిరాబెన్ మృతికి బీజేపీ నాయకుల నివాళి



**కారేపల్లి డిసెంబర్30 (విజయం న్యూస్):**
భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి హిరాబెన్ మృతికి కారేపల్లిలో బీజేపీ శ్రేణులు నివాళ్లు అర్పించారు. శుక్రవారం కారేపల్లిబస్టాండ్ సెంటర్లో హిరాబెన్ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు దనసరి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు తురక నారాయణ, భూక్యా సుజాత, మండల నాయకులు గద్దం దిలీప్, తురక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్హెచ్పిఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



**కారేపల్లి డిసెంబర్30 (విజయం న్యూస్):**
సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు రోజుగా ప్రకటించాలని, గిరిజన బంధును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎల్హెచ్పిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టింది. ఆ కార్యక్రమానికి కారేపల్లి మండలం నుంచి వెళ్లకుండా కారేపల్లి ఎస్ఐ పి.రామారావు ఎల్హెచ్పిఎస్ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. నంగారా బేరి లంబాడి హక్కుల పోరాట సమితి కారేపల్లి మండల అధ్యక్షులు రమేష్ నాయక్, జనరల్ సెక్రెటరీ ప్రసాద్ నాయక్, గుగులోత్ రమేష్, వంశీ, విగ్నేష్ లను పోలీసులు అలుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎల్హెచ్పీఎస్ నాయకులు గుగులోత్ రమేష్, ప్రసాద్ లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గిరిజనులను మభ్యపుచ్చుతుందని విమర్శించారు. తండాలను పంచాయతీలుగా చేసిన నిధులు లేకపోవడంతో అవి అభివృద్ధికి నోచుకోవటం లేదన్నారు. లంబాడీల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 తేదీని సెలవు దినముగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అరెస్టులతో గిరిజనుల హక్కులను కాల రాయవద్దని, గిరిజన సమస్యలను పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## చందూ 'క్లిక్' కు జాతీయ బహుమతి
### -మాజీ ఎంపీ పొంగులేటి అభినందన




**(ఖమ్మం-విజయంన్యూస్):**
బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత ఫొటోగ్రాఫర్ సిహెచ్. చంద్రశేఖర్ (చందూ)కు జాతీయ స్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో ఉ త్తమ బహుమతి లభించింది. ఖమ్మం ఫొటోఆర్ట్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు వైజాగ్లోని అరకులో నాలుగు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో 'ల్యాండ్స్కేప్' విభాగంలో చందూకు ఈ బహుమతి లభించింది. దీనిని పోటీల ముగింపు అనంతరం శుక్రవారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఫొటోగ్రఫీ అకాడమీ సెక్రటరీ విశ్వేందర్ రెడ్డి, ఏపీ ఫొటోగ్రఫీ అకాడమీ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, ప్రముఖ కవయిత్రి రావులపాటి సునీతా, కెపిఏవో అధ్యక్ష, కార్యదర్శులు చింతల నాగేశ్వరరావు, సెక్రటరీ వి. నాగరాజు దేవర తదితరులు చందూకు అందజేశారు. చందూకు జాతీయస్థాయిలో బహుమతి రావడం పట్ల ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు జిల్లా ఫొటోగ్రఫీ అసోసియేషన్ బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# వాడ వాడకు మంత్రి పువ్వాడ అజయ్





### రేపటి నుండి శ్రీకారం చుట్టనున్న మంత్రి అజయ్
### సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించనున్న మంత్రి పువ్వాడ

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**
అజయ్.. అజయ్.. అజయ్ ఇటు ప్రతిపక్షల్లో, అటు ప్రజల్లోనూ ప్రతి రోజూ ప్రతిధ్వనిస్తున్న పేరు. ఆ పేరంటేనే ఓ సంచలనం.సకల వర్గాల ప్రజలతో మమేకమవుతున్న మంత్రి పువ్వాడ అజయ్ ది ఐకాన్ ఆఫ్ ప్రోగ్రెస్.నడుస్తున్న రాజకీయచరిత్రలో తిరుగులేని శక్తిగా ఎదిగిన పువ్వాడ అజయ్ కుమార్ తనకు తానే సాటి. ఆయనకు ఎవరూ సరిలేరు.అయినప్పటికీ ప్రజలకు మరింత చేరువ అవ్వాలన్న ఉద్దేశ్యంతో ఈ నూతన సంవత్సరం సందర్భంగా వాడ వాడ కు పువ్వాడ కార్యక్రమను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శ్రీకారం చుట్టనున్నారు. ఈ నేపథ్యంలో జనవరి 1న మొదటిగా 17,27వ డివిజన్లలో వాడ వాడ పువ్వాడ కార్యక్రమంను మంత్రి అజయ్ కుమార్ ప్రారంభించ నున్నారు.ఈ వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో మంత్రి అజయ్ కుమార్ తో పాటు మేయర్,మున్సిపల్ కమిషనర్, అన్ని విభాగాల అధికారులు ఉండనున్నారు.ప్రజల సమస్యల ను నేరుగా తెలుసుకొని అక్కడికక్కడే మంత్రి అజయ్ కుమార్ పరిష్కరించనున్నారు. భారీ జన సమీకరణతో కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఇప్పటికే రెండుసార్లు ముఖ్యనాయకులు, కార్పొరేటర్లుతో సన్నాహక సమావేశం నిర్వహించారు.

### వాడవాడ పువ్వాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి: సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్

వాడ వాడ పువ్వాడ కార్యక్రమంకు సంబంధించి సన్నాహక సమావేశంను మంత్రి పీఏ రవికిరణ్ అధ్యక్షతన వీడీవోస్ కాలనీలోని మంత్రి పువ్వాడ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్ కమర్తపు మురళి, సీనియర్ నాయకులు ఆర్జేసి కృష్ణ, మైనారిటీ నాయకులు తాజుద్దీన్ కార్పొరేటర్లు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.




# బొకేలు,శాలువాలు వద్దు..
## నోట్ బుక్స్,స్టేషనరీ ఇవ్వండి.

**అంగన్ వాడి పిల్లలకు మ్యాట్ లు ఇవ్వండి..మీ గ్రామాల్లో,మీ వార్డుల్లో పాఠశాలలను దత్తత తీసుకోండి.**
**వృధా ఖర్చుల స్థానంలో ఒక మంచి పనికి ముందుకు రండి.**
**మీరు చేసే చిన్న సహాయం భవిష్యత్తు తరాలకు వెలుగులు నింపేదిగా మారుతుంది.**
**రానున్న నూతన సంవత్సరానికి ఒక కొత్త నిర్ణయం తీసుకోండి.**
**ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రజలకు మంత్రి పువ్వాడ విజ్ఞప్తి.**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**



నూతన సంవత్సరం-2023 సందర్భంగా తనను కలువటానికి వచ్చే వారు ఎవరు కూడా బొకేలు, శాలువలు తీసుకురావొద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విజ్ఞప్తి చేసారు. ఇతర నేతలను, అధికారులను కలువటానికి వెళ్ళేటప్పుడు కూడా ఇదే విధంగా ముందుకు వెళ్లాలని కోరారు. అలాంటి వృధా ఖర్చుల స్థానంలో విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. వాటి స్థానంలో విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, బ్యాగులు, వాటర్ బాటిల్స్, పెన్నులు, పెన్సిళ్లు, అంగన్ వాడి పిల్లలకు మ్యాట్లు, చిన్న వాటర్ బాటిళ్లు, ఇతరత్రా వాటిని అందించాలని కోరారు. రానున్న నూతన సంవత్సరము 2023 సందర్భంగా అందరూ ఒక కొత్త నిర్ణయం తీసుకొని,అమలు చేయాలని కోరారు. నూతన సంవత్సరంతో పాటుగా జన్మదినాల సందర్భంగా ఇలాంటి సమాజ హిత కార్యక్రమం చేపట్టడం ద్వారా పేద,మధ్య తరగతి విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.వివిధ కార్యక్రమాల సందర్భంగా కూడా ఇదే విధానాన్ని పాటించాలని కోరారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు ఈ దిశగా రానున్న జనవరి ఒకటో తేదీ నుండి ఈ నిర్ణయాన్ని అమలు చేసి జిల్లాలో ఓ సరికొత్త విధానానికి నాంది పలుక లన్నారు..నాయకులు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని ఆయా పాఠశాలల అభివృద్ధి లో భాగస్వాములు కావాలని కోరారు.

# ఖమ్మంలో కాంగ్రెస్ నేత క్యాలెండర్ ఆవిష్కరణ



(ఖమ్మం-విజయంన్యూస్)

నగర కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో 2023 వ సంవత్సరం నూతన క్యాలెండర్ ను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన కాలం జ్ఞాపకాలను మననం చేసుకుంటూ భవిష్యత్తు మరింత ఆనందమయం చేసుకోవాలని అన్నారు, ఓబీసీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని కాంగ్రెస్ లోని అన్ని అనుబంధ సంఘాలు ఇదే స్ఫూర్తి తో కార్యక్రమాలు చెయ్యాలని, ప్రతి కార్యకర్త ఒక సైనికినిలాగ పనిచేసి రాబోయే రోజుల్లో పార్టీని పటిష్టపరచాలని కోరారు, 2023 వ సంవత్సరం ప్రతి ఒక్కరికీ సుఖ సంతోషాలతో పాటు అభివృద్ధిని ప్రసాదించాలని. అ బగవంతున్ని కోరుతున్నామన్నారు, 2023 వ సంవత్సరం లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని కష్టించి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన5గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు పుచ్చకాయలు వీర భద్రం, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి, నగర కాంగ్రెస్ నాయకులు ఎమ్మే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు,నాయకులు



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎంఎల్సీ తాతా మధుసూదన్, ఇతర నాయకులు నేడు తిరుమల వెంకటేశ్వరస్వామి దర్శించుకున్నారు. అనంతరం వారు శ్రీవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు యావత్ దేశ ప్రజలకు అందించేందుకు స్థాపించిన బిఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధించాలని, బిఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పించిన ప్రతి సంకల్పం నెరవేరే విధంగా ఆ భగవంతుడి ఆశీస్సులు వారికి ఉండాలని వారు శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

# ఖమ్మం నందమూరి యువసేన ఆధ్వర్యంలో 250 దుప్పట్లు పంపిణీ



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం లో ఏమి లేకుండా బయట పడుకునే, చలికి, దోమలకు ఇబ్బంది పడ్తున్న అనాథలకు ఖమ్మం నందమూరి యువసేన తరపున తమ హీరో బాలయ్య బాబు సినిమా వీరసింహరెడ్డి జనవరి 12 న రిలీజ్ అవుతున్న సందర్భంగా బాలయ్య అభిమానులు ఖమ్మం లోని రైల్వే స్టేషన్, బస్టాండ్, గవర్నమెంట్ హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న 250 మంది అనాథలకు రూ.50వేలరూపాయిల దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నందమూరి యువసేన అధ్యక్షులు నల్లమల రంజిత్, మధు తారక్, సతీష్, చంద్రశేఖర్ ఆజాద్, బాలాజీ, నవీన్ తదితరులు పాలుగోన్నారు

# ఆల్ మేవా సంఘం ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)



ఖమ్మం నగరంలోని కస్బా బజార్ లో, ఆల్ మేవా జిల్లా సర్వసభ్య సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఆదిల్ షరీఫ్ అధ్యక్షతన జరిగిననది. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గాన్ని సభ్యులందరి ఆమోదంతో ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి (జాయింట్ సెక్రటరీ) ఖాజా జమీర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. నూతన కార్యవర్గంలో ఆల్ మేవా జిల్లా అధ్యక్షులుగా వాణిజ్య పన్నుల శాఖాలో పనిచేస్తున్న షేక్ యాకుబ్ పాషా, ప్రధాన కార్యదర్శి గా షేక్ మదార్ సాహెబ్..... అడిషనల్ జనరల్ సెక్రటరి గా ఖాదర్ బాబా, కోశాధికారిగా షైక్ ముదస్సిర్, వైస్ ప్రెసిడెంట్ లుగా సాదిక్ అలీ, రఫీ, జాయింట్ సెక్రటరీ గా షైక్ అబ్దుల్ భాషావలి, షైక్ మహమూద్, షైక్ మౌలాకర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సయ్యద్ చాంద్ పాషా, ఐటీ సెక్రెటరీగా ఎండీ జాకిర్ హుస్సేన్ , ఎండి ఖలీల్, ఈ సి మెంబెర్స్ గా షైక్ ఖాజా మొయినుద్దీన్ , షైక్ మదర్ సహాబ్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నకోవడం జరిగింది. చీఫ్ అడ్వైజర్ గా ఎండీ.సలీం (మాజీ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్), గౌరవ అధ్యక్షులుగా నయీమ్ పాషాను ఎన్నుకోవడం జరిగింది..ఈ సందర్భంగా నగర మాజి కార్పొరేటర్ షౌకత్ అలీ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన యాకుబ్ పాషా మాట్లాడుతూ జిల్లా లోని మైనారిటీ ఉద్యోగుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం, వారి సమస్యల సాధనకై పాటుపడతానని పేర్కొన్నారు. తనపై నమ్మకముంచి జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు ఆదిల్ షరీఫ్ కి రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేసారు. తనని సమర్ధించిన, సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేసారు.

# నేలకొండపల్లి మండలంలో యువజన కాంగ్రెస్ నాయకులు అరెస్ట్



(నేలకొండపల్లి-విజయంన్యూస్)

తెలంగాణా రాష్ట్రంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగ నోటిఫికేషన్లో జరుగుతున్న అవకతవకతలపై యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు రేపు ఛలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులని హౌజ్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు..అరెస్టైన వారిలో నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు,పగిడికత్తుల సుదర్శన్,మార్తి కోటి,చల్లగుండ్ల భద్రి,లంజంపల్లి వీరబాబు..


# గ్రామ పంచయతీలను బతకనివ్వండి

## బిబిసీపీఐ(ఎం.ఎల్) ప్రజాపందా

(ఖమ్మం-విజయంన్యూస్)

గ్రామ స్వరాజ్యాన్ని పునాదులు వేయాల్సిన స్థానిక సంస్థలను,వాటి పాలనను కేంద్ర,రాష్ట్ర పాలకులు ధ్వంసం చేస్తున్నారు.నిధుల లేమితో, విధుల కొరతతో అసలే సతమత మవుతున్నారు. మూలిగే నక్కపై తాటపండు పడ్డట్లుగా,గ్రామ పంచాయతీలకు ఇచ్చిన 15 వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించింది.కనీసం సర్పంచ్ లకు తెలియకుండా దొడ్డి దారుల్లో తరలించింది.నేరుగా పంచాయతీ ఖాతాల్లో పడ్డ ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిన తీరు అన్యాయ మైనది. అసలే గ్రామ పంచాయతీలు వీధి దీపాలు వేయలేని,శానిటరీ కాలువలు తీయలేని దీనావస్థ లో వున్నాయి.వచ్చే కొద్ది కేంద్ర ప్రభుత్వ నిధులను మళ్ళించడం గ్రామ పంచాయతీలను మరింత ఉత్సవ విగ్రహాలుగా మార్చడమే.సర్పంచులను శక్తి లేకుండా చేసి ప్రజల ముందు అవమానించడమే.ఇప్పటికే కొందరు సర్పంచ్ లు అప్పులు పాలయ్యారు.కొందరు బరించలేని స్థితిలో రాజీనామాలు చేస్తున్నారు.ఈ పరిస్థితికి పంచాయతీ రాజ్ వ్యవస్థ,ప్రభుత్వం సిగ్గుపడాలి. తక్షణమే ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇచ్చిన నిధులు విడుదల చేయాలి.లేకపోతే సర్పంచ్ లు ఉద్యమానికి సిద్ధపడాలి...వారి ఉద్యమానికి ప్రజా పందా మద్దతు అందిస్తుంది..

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



**కారేపల్లి డిసెంబర్30 (విజయం న్యూస్):**
ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సిఫార్సు తో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను కారేపల్లి మండలంలోని లబ్ధిదారులకు శుక్రవారం ఖమ్మంలోని ఎంపీ నామ క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఎంపీ క్యాంపు కార్యాలయ ఇంచార్జి కనకమల్ల సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్ లు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా నూతనంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన పెద్దబోయిన ఉమాశంకర్ ను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సర్పంచ్ బానోత్ కుమార్, సోసైటీ డైరక్టర్లు దేగల ఉపేందర్, మర్సకట్ల రోశయ్య, బీఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాస్, ఎడ్లపల్లి రాము, రాంకిషోర్ నాయక్, భూక్య మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## గార్ల ఒడ్డు దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు



**ఏన్కూరు, డిసెంబర్ 30 (విజయం న్యూస్)**
మండల పరిధిలోని గార్ల ఒడ్డు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎమ్మెల్యే రాములు నాయక్ ను ఆలయ మేనేజర్ శేషయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బీటుకూరి వేణుగోపాల చార్యులు, నాగరాజా చార్యులు, కిరణ్ చార్యులు, పాల్గొన్నారు.

## వికలాంగులకు దుస్తుల పంపిణీ....



**అశ్వాపురం డిసెంబర్ 30 (విజయం న్యూస్)**
మండల కేంద్రంలోని ఆర్ సి ఎం చర్చిలో గల వికలాంగులకు శుక్రవారం మండలానికి చెందిన దిశ వెల్ఫేర్ ప్రొటెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో దుస్తులను పంపిణీ చేశారు. తొలుత పిల్లలతో కలిసి నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించి ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంస్థ మండల అధ్యక్షురాలు మద్దెల అన్నపూర్ణ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు అనేక సేవలు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న వారు తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారం దిశగా పనిచేస్తామన్నారు. వీటితోపాటు తమ కమిటీ సభ్యులను కలిసి అనేక సేవా కార్యక్రమాలు చేసేందుకు నిర్ణయించుకున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. దిశా కమిటీ సభ్యులు మాలో సువర్ణ, చెట్టి హేమలత, కాపుల సుజాత, అప్పుల విజయలక్ష్మి, మల్లు స్వరూప, పసుపులేటి మేరీ పాల్గొన్నారు.

# బిఎస్పి తీర్థం పుచ్చుకున్న ప్రజా ఆదరణ కలిగిన నాయకుడు పీక మల్లేష్.....



**మణుగూరు డిసెంబర్30 (విజయం న్యూస్):**
మణుగూరు మండలంలో ఈరోజు బహుజన సమాజ్ పార్టీ పినపాక నియోజకవర్గ అధ్యక్షులు ఇర్ప రవికుమార్. దొర ఆధ్వర్యంలో మణుగూరు మండలలోని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు . పినపాక బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు ఇర్ప రవి కుమార్ సమక్షంలో బీఎస్పీ పార్టీలో చేరడం జరిగింది. ఏ పార్టీ లో పని చేసిన బహుజన కులాలకు భవిష్యత్తు లేదు అందుకే బహుజనులకు భవిష్యత్తు కల్పించేది ఒక బహుజన సమాజ్ పార్టీ. మాత్రమే.అని అందుకే నేను పార్టీలో చేరడంజరిగింది మణుగూరు మండలబీఎస్పీ పార్టీ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. పికా మల్లికార్జునరావు మాట్లాడుతూ. ఏందరోమహానీయుల త్యాగాలతొ ఏర్పడినపార్టీ బీఎస్పీ పార్టీ ద్వారానేబహుజనులకు రాజ్యాధికారం సాధ్యం. అందుకే నేను పార్టీలో చేరినాను బీఎస్పీ అధికారం లోకి వస్తేనే భారత రాజ్యాంగం అమలు జరుగుతుంది. రాజ్యాంగ పరంగా ఉన్న హక్కులు అవకాశలు మన బీసీ. యస్సీ. యస్టీ. మైనారిటీ ల సమాజాలకు భవిష్యత్తు ఏర్పడుతుంది నేను చేరటం కాదు మన బహుజన కులాలను ఐక్యం చేసి బహుజన సమాజ్ పార్టీ బలోపేతం చేస్తాను అన్ని సబాముఖం తెలియజేచున్నాను ఇ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా ఈసీ మెంబెర్ పాక వెంకటేశ్వర్లు.పినపాక నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పూనే%శీ%.నరేష్. మణుగూరు మండల. మహిళ కన్వీనర్ మౌనిక.పినపాక సోషల్ మీడియా ఇంచార్జి ఇర్ప పవన్. తదితరులు పాల్గొన్నారు.

# నిషా నీడలో.. 'న్యూ ఇయర్'




### వినోదం విషాదంగా మారకుండా వేడుకలు జరుపుకోవాలి

### శృతి మించితే చర్యలు -ఎస్సై పీ.రామారావు

**కారేపల్లి డిసెంబర్30 (విజయం న్యూస్):**
నూతన సంవత్సర వేడుకలు శృతి మించితే చర్యలు తప్పవని కారేపల్లి ఎస్సై పీ.రామారావు అన్నారు. శుక్రవారం కారేపల్లిలో పోలీసు స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ డీజే, సౌండ్ బాక్స్‌లకు అనుమతులు లేవన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేసిన వారిని గుర్తించి వాహనాల సీజ్. చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బైక్, సాధారణ ర్యాలీలకు అనుమతులు లేవని, 31వ తేది రాత్రి నుండి నూతన సంవత్సరం ఉదయం వరకు పోలీస్ స్టేషన్ పరిధిలో నాకాబందీ, వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ఉంటాయన్నారు. బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు జరుపుకోవద్దని, వేడుకల పేరుతో ఇతరులకు ఇబ్బంది కల్గిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నూతన సంవత్సర స్వాగత వేడుకలను వ్యక్తిగత భద్రత పాటిస్తూ సురక్షితంగా, సంతోషకరంగా మిత్రులు, కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని సూచించారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవు



### - సిఐ సిహెచ్ శ్రీనివాస్.

**అశ్వాపురం, డిసెంబర్ 30,(విజయం న్యూస్),**
మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ డిసెంబర్ 31, నూతన సంవత్సరం సందర్భంగా మండల ప్రజలు ప్రశాంత వాతావరణం లో వేడుకలు జరుపుకోవాలి అని అన్నారు. డిసెంబర్ 31 రాత్రి ఎవరైనా చట్ట విరుద్ధమైన పనులు చేసిన, కొట్టుకున్న, రోడ్లమీద ఇబ్బందికరంగా ప్రవర్తించిన, టు వీలర్ బైక్ పై స్టంట్స్ చేసిన ,ర్యాష్ డ్రైవింగ్ చేసిన,, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దు అని,రోడ్డు పై కేక్ కటింగ్, ఓపెన్ డ్రింకింగ్ చేయరాదు అని అన్నారు. ఎవరైనా పై నిబంధనలను ఉల్లంఘించిన ఎడల చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడును అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సముద్రాల జితేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పడిపోతున్న పత్తి ధర - ఆందోళనలో రైతులు



**ఏన్కూర్, డిసెంబర్ 30 (విజయం న్యూస్)**

పత్తి ధర పడిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సీజన్ ఆరంభంలో ఉన్న ధర ప్రస్తుతం లేదు. రెండు నెలల క్రితం క్వింటా పత్తి ధర 9 వేల రూపాయలు పలకగా అది క్రమేణ తగ్గుతూ ప్రస్తుతం 7 వేల రూపాయల లోపే పలుకుతున్నది. దీంతో రైతులు అసంతృప్తి, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో సుమారు 12 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ఎకరానికి సుమారు 50 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టారు. తొలుత ధర ఆశాజనకంగా ఉండటంతో రైతులు ఆనందించారు. ఆ తర్వాత ధర పడిపోతుండడంతో రైతులు ఆందోళన చెందారు. ప్రభుత్వం స్పందించి పత్తికి గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## శెట్టిపల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే



**ఏన్కూర్, డిసెంబర్ 30 (విజయ న్యూస్)**

ఏన్కూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లి వెంకటేశ్వరరావును శుక్రవారం వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ పరామర్శించారు. శెట్టిపల్లి వెంకటేశ్వరరావు గత రెండు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాలూ నాయక్, బి ఎస్ ఆర్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ విసనపల్లి నాగేశ్వరరావు, గోరెంట్ల రమణయ్య, వర శంకర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి: ఎస్సై సాయి కుమార్




**ఏన్కూరు, డిసెంబర్ 30 (విజయం న్యూస్)**

ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఏన్కూరు ఎస్సై బి.సాయికుమార్ కోరారు. శుక్రవారం ఎస్ఐ విజయం న్యూస్ తో మాట్లాడుతూ... నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాగి రోడ్లపై తిరగరాదని అన్నారు. ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, సుఖశాంతులతో పండుగ జరుపుకోవాలని ఎస్సై కోరారు. ట్రాఫిక్ కు, ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

# గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని సిపిఐ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ధర్నా.



**మణుగూరు డిసెంబర్ 30( విజయం న్యూస్)**

గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని ఫెడరల్ వ్యవస్థను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ రాష్ట్ర సమితి పిలుపుమేరకు గురువారం మణుగూరు అంబేద్కర్ విగ్రహం ఎదుట సిపిఐ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి మణుగూరు మండల కార్యదర్శి జంగ%శీ% మోహన్ రావు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి గవర్నర్ వ్యవస్థ వలన ప్రభుత్వాలని ఈరోజు వారి ఇష్టం వచ్చినట్టుగా ఆడించే విధంగా కేంద్ర ప్రభుత్వం చెప్పిన విధంగా చేస్తూ కీలుబొమ్మలాగా వ్యవస్థ మారిందని, కావున ఈ వ్యవస్థను రద్దుచేసి ఫెడరల్ వ్యవస్థను కొనసాగించాలని, రాజ్యాంగ నిర్మాత అయిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, అన్నారు.ఈ ధర్నా నిరసన కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు ఆర్ లక్ష్మీనారాయణ, గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందేకుటుంబరావు, సిపిఐ సీనియర్ నాయకులు అక్కి గురవయ్య ఏఐటీయూసీ మండల అధ్యక్షులు తోట రమేష్ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ వి నాయుడు, పట్టణ కార్యవర్గ సభ్యులు, జక్కుల రాజబాబు, ఆధర్ల రాములు ,వార్డు మెంబర్ వజ్జా వెంకటేశ్వర్లు, గడ్డికొప్పుల రాములు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుని ఔదార్యం..

### -సర్వాయి గుంపు వలస గొత్తి కోయలకు దుప్పట్లు పంపిణీ .

**మణుగూరు డిసెంబర్ 30 (విజయం న్యూస్)**



సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఓసి 2 లో ఆపరేటర్ గా పనిచేస్తున్న భోగా రాజలింగు ఆధ్వర్యంలో కూనవరం పంచాయతీ పరిధిలోని రేగుల గండి సర్వాయి గుంపు వలస గొత్తి కోయల కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు .

ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి సభ్యులు ఎస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చలికాలంలో నిరుపేదలకు తన శక్తి మేరకు రాజలింగు దుప్పట్లు పంపిణీ తో పాటు ఏదో ఒక సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావటం అభినందనీయమని సామాజిక సేవా కార్యక్రమాల్లో మణుగూరు ఏరియా సింగరేణి ఉద్యోగులు తమ ప్రత్యేకతను చాటుకుంటూ ఉంటారని ఆయన ప్రశంసించారు, ఈ కార్యక్రమంలో అంగోత్ మంగిలాల్, చుక్కయ్య దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి దుప్పట్లు,జ్యూట్ బ్యాగులు , క్యాలెండర్లు పంపిణీ...

### -భూక్య దేవ్ సింగ్ మున్సిపల్ కమిషనర్(వి ఆర్ ఎస్).లి



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 విజయం (న్యూస్):-**

ములుగు మండలం లోని కాసిందేవిపేట గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ మహమ్మద్ అహ్మద్ పాషా అధ్యక్షతన దుప్పట్లను అందజేసిన భూక్య దేవ్ సింగ్ మున్సిపల్ కమిషనర్(వి ఆర్ ఎస్) .ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి దేవ్ సింగ్ మాట్లాడుతూ రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా నిరుపేద కుటుంబ ప్రజలకు దుప్పట్లు ఇవ్వాలనే సంకల్పంతో ములుగు నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు(బ్లాంకెట్స్)పంపిణీ చేయాలనే ఆకాంక్షతో ప్రతి నిరుపేద కుటుంబ సభ్యులు కంటినిండా నిద్రపోవాలనే సంకల్పంతో ఇలాంటి కార్యక్రమాన్నికి కంకణం కట్టామని తెలుపుతూ శుక్రవారం కాసిందేవిపేట గ్రామ పంచాయతీ సిబ్బందికి 55 కుటుంబాలకు దుప్పట్లు మరియు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేయాలనే ఉద్దేశంతో నియోజకవర్గంలోని ప్రతి ఇంట్లో ప్లాస్టిక్ రహిత బ్యాగులుండాలనే ఆకాంక్షతో పర్యావరణాన్ని రక్షించే దిశగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరుతూ గ్రామస్తులందరికీ 2023 నూతన సంవత్సర క్యాలెండర్ లను అందజేస్తూ ఈ గ్రామంలో ఉన్న 100 మంది ప్రజలకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేసిన భూక్య దేవ్ సింగ్ మున్సిపల్ కమిషనర్(వి ఆర్ ఎస్).ఈ సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచ్ మహమ్మద్ అహ్మద్ పాషా మాట్లాడుతూ ఇంత సహృదయం కలిగి నేను, నాది,నా కుటుంబం అనే ఈ రోజుల్లో కూడా ఇంత మంచి ఆలోచనతో ములుగు నియోజకవర్గంలో ఎలాంటి పదవి లేకుండా సొంత డబ్బులతో ఖర్చు పెడుతూ సహాయం చేయాలనే సంకల్పం కలిగిన దేవ్ సింగ్ భవిష్యత్తులో మన ములుగు నియోజకవర్గంలో కూడా ఇలాంటి సేవలు అందరికీ అందే విధంగా మనమందరం కృషి చేయాలని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లిసామాజిక వేత్త దొంతి విజేందర్ రెడ్డి,సేవాలాల్ సేన ములుగు జిల్లా అధ్యక్షులు బాధావత్ రాజ్ కుమార్,ఇనుముల సుధాకర్,మర్రి రాజు,రమేష్ గ్రామ ప్రజలు 100 మందిలి పాల్గొన్నారు.

# జిల్లాలో సైబర్ క్రైమ్ పెరిగింది





## ప్రజలందరు తప్పకుండా సైబర్ నేరాలపై అవగాహణ కల్గి ఉండాలి
## రోడ్డుప్రమాదాలు తగ్గుముఖం పట్టాయి
## సీసీ కెమోరాలతో కొంత వాహనాల వేగం తగ్గిపోయింది.
## విలేకర్ల సమావేశంలో సీపీ విష్ణు ఎస్.వారియర్

(ఖమ్మం-విజయంన్యూస్)




ఖమ్మం జిల్లాలో సైబర్ క్రైమ్స్ ఎక్కువ పెరిగాయని, వాటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటాన్నామని ఖమ్మం సీపీ విష్ణు ఎస్.వారియర్ అన్నారు. ఖమ్మం కమిషనరేట్ కార్యాలయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపి విష్ణు వారియర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లా లో 52శాతం సైబర్ క్రైమ్ పెరిగింది కానీ సైబర్ నేరాలు ద్వారా మోసపోయిన రికవరీనీ రాష్ట్రంలోని ఎక్కువ చేశాం . ఖమ్మం జిల్లాలో ఈ సంవత్సరం నాలుగు వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. రాష్ట్ర లో ఎక్కడా లేనివిధంగా ఖమ్మం జిల్లాలో పాస్ పోర్ట్ ఎంక్వయిరీ రెండు రోజుల్లో పూర్తి చేస్తున్నాం . ఈ సంవత్సరం రోడ్ యాక్సిడెంట్ లు 50% తగ్గాయి .రాబోయే సంవత్సరంలో స్పీడ్ బోర్డింగ్లు ఏర్పాటు చేయబోతున్నాం . జిల్లాలో ఈ సంవత్సరం 27 చైన్ స్నాకింగ్ కేసులో నమోదు కాదు 24 చేదించడం జరిగింది . ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ 38 శాతం తగ్గటం జరిగింది . సైబర్ నేస్తం అనే నెంబర్ నుండి జిల్లా లో 15 గ్రూపుల్లో యాడ్ చేయడం జరిగింది . దీని ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తుంది . ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా పట్టుబడిన గంజాయి 8 వేల కిలోల గంజయిని కాల్చివేయటం జరిగింది . ఈ సంవత్సరం చైల్డ్ లేబర్స్ సంఖ్య జిల్లా వ్యాప్తంగా తగ్గింది . జిల్లా వ్యాప్తంగా దొంగతనాల సంఖ్య పెరుగుతున్నాయి . అదేవిధంగా రికవరీ కూడా జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ బోస్, డీఎస్పీలు రామాంజనేయులు, సీఐలు , ఎస్ఐలు, సిబ్బంది కలిసి మాట్లాడతారు.

# ప్రధాని నరేంద్రమోడీ తల్లిమరణంతో సంతాపం

### -మంత్రి పువ్వాడతో పాటు ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

(ఖమ్మం-విజయంన్యూస్)

ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాతృమూర్తి హీరాబెన్ మరణం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం ప్రకటించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రధాని మోదీ తల్లి మృతి బాధాకరం-మాజీ ఎంపీ పొంగులేటి

(ఖమ్మం-విజయంన్యూస్):

మన దేశపు ప్రధాని నరేంద్రమోదీ తల్లి హిరాబెన్ మృతి చెందడం బాధాకరమైన విషయమని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయాన్నే ఆమె మృతి వార్త తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనట్లు తెలిపారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీతో పాటు వారి కుటుంబ సభ్యులందరికీ సానుభూతిని ప్రకటించారు.

రైతులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నారు.ప్రధాని మోదీ మాతృమూర్తి హీరాబెన్ మోదీ శుక్రవారం అనారోగ్యంతో కన్నుమూయడం పట్ల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. మాతృమూర్తిని కోల్పోయిన ప్రధాని మోదీకి , వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'నిండు నూరేండ్లు పూర్తి చేసుకుని ఆమె ఈశ్వరుని చెంతకు చేరారు ..ఇటీవలే నూరేళ్ళ పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారని అన్నారు. వందేళ్ళు సంపూర్ణ జీవితాన్ని గడిపిన ఆమె అహ్మదాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూయడం బాధాకరం : నామ